## 3

*రూపాంతరపు జీవితము దాని*
*నియమావళిలో మానని*
*శుద్ధీకరణను ప్రసాదిస్తుంది*

# పాపపు సమస్యకు పరిష్కారం

## (1 యోహాను 1:5-2:2)

క్రైస్తవుడైనంత మాత్రాన జీవిత సమస్యలన్నియూ తొలగిపోవు. క్రైస్తవునికి వ్యాధి వస్తుంది, మరణం వస్తుంది. వారు తమ ఉద్యోగాలను పోగొట్టుకోవచ్చు, వారి వ్యాపారాలు దివాలా తీయవచ్చు. వ్యక్తిగత బాంధవ్యాలలో నిరాశలు ఏర్పడవచ్చు. వారికి కుటుంబ సమస్యలుండవచ్చు. క్రైస్తవులచే ఎదుర్కొబడే మిక్కిలి గొప్పదైన సమస్య ఆరోగ్య సమస్యలలో, ఆర్థిక సమస్యలలో, లేక కుటుంబ సమస్యలలో కన్పించదు. అది పాపపు సమస్య.

క్రైస్తవుడు పాపమునుండి రక్షింపబడ్డాడు. అతడు యేసునందు విశ్వాసించి (యోహాను 8:24), పాపముల విషయమై మారుమనస్సు పొంది (లూక 13:3) తన విశ్వాసాన్ని ఒప్పుకొని (1 తిమోతి 6:12), క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినట్టయితే (గలతీయులకు 3:27), అతడు తన పాపములకు క్షమాపణ పొందుతాడు (అపొస్తలుల కార్యములు 2:38). ఆ సమయమందు అతడు క్రొత్తగా జన్మించాడు; అతడు ప్రభువు సంఘానికి చేర్చబడి; రక్షింపబడినవాడౌతాడు.

అయినప్పటికి క్రైస్తవుడు యింకా పాపం చేస్తాడు! అతడు పాపంనుండి రక్షింపబడి నప్పటికి, అతని రక్షణ పాపంచేయకుండ అతని నిలుపదు – పాపపు సమస్య అతని వెంటాడుతునే ఉంటుంది. అతని పాపపు సమస్యను మూడింటిలో ఏ ఒక మార్గంలోనైనా పరిష్కరించుకొన ప్రయత్నించవచ్చు: (1) అతడింకా పాపం చేస్తాడు గనుక తాను రక్షింప బడలేదని తీర్మానించుకోవచ్చు. అతడు లోకంలోనికి తిరిగి వెళ్లవచ్చు లేదా బాప్తిస్మం పొందడం ద్వారా రక్షణను వెదకవచ్చు. (2) పాపంచేయకుండ అతడు జీవించలేక పోతున్నందున, క్రైస్తవుడుగా జీవించే ఆలోచనను అతడు “మానుకోవచ్చు.” దేవుని బిడ్డగా ఉండడానికి అతి బలహీనుడుగాను, అతి అయోగ్యుడుగాను తాను తలంచుకొంటాడు. (3) తాను ఎలాగైనా పాపం చేస్తున్నందున దాన్ని గూర్చి వ్యాకులపడుతూ వదులుకో డానికి అతడు తీర్మానించుకోవచ్చు. ఈ విధంగా, పాపంలో జీవితాన్ని కొనసాగిస్తూ ఉండగా, అతడు క్రైస్తవుడుగా కొనసాగుతాడు.

వీటిలో ఏదియు పరిష్కారము కానేరదు. అయితే బైబిలు సహాయాన్ని చూపుతుంది. ప్రత్యేకించి, 1 యోహాను 2:1, 2లో దాని మూల వాక్యంతోపాటు, పాపపు సమస్యకు పరిష్కారం చూపబడింది. పాపము మరియు క్రైస్తవుడు అనేదాని విషయంలో అతడు

నాలుగు పాయింట్లను చూపుతాడు.

## క్రైస్తవులు పాపం చేయకూడదు

"మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులు మీకు వ్రాయించుచున్నాను" అని యోహాను అంటున్నాడు (1 యోహాను 2:1). (1 యోహాను 2:15, 16; గలతీయులకు 5:19–22; రోమా 6:12–14లను కూడా చూడు).

యోహాను పాఠకులకు ఈ సందేశం అవసరమైయుంది. జ్ఞానతత్వవాదం అనే భిన్నమతాన్ని (Gnosticism) దాని ఆరంభ దశల్లో వారిలో కొందరు అంగీకరించి నట్టున్నారు. ఈ జ్ఞాన తత్వవాదంలో చాలా రూపాలున్నాయి, కాని అన్నింటిలోను యిది మాత్రం సాధారణంగా ఉంది: శరీరము – దానికి సంబంధించిన యావత్తు – కేవలం చెడ్డది; కాని ఆత్మ – మరియు దానితో సంబంధం కలిగిన ప్రతిదీ – మంచిది.

దైవతత్వ శాస్త్రంగా, శరీరంగా యేసు నిజంగా దేవుడైయుండవల్లపడదనే తీర్మానానికి యిది వారిని నడిపించింది. దేవుడు, ఆత్మయైయున్నందున, ఈ దుష్ట, పాపభూయిష్టమైన దేహంలో నివసించడానికి ఒల్లపడని మంచివాడైయుంటాడు. గనుక, వారు క్రీస్తు కేవలం శరీరంలో ఉన్నట్టు *కన్పించాడు* అంతేనని వారు చెప్పవచ్చు. (1 యోహాను 4:2, 3 చూడు.)

నైతికంగా, రెండు వ్యతిరేకమైన భావాలను జ్ఞాన తత్వవాదులు తీసికొనేలా అదే రకమైన విశ్వాసం నడిపించింది. శరీరము చెడ్డది గనుక, క్రైస్తవుని పని శరీరాన్ని ఉపేక్షించడమైయుంటుంది లేదా అంగహీనుడుగా చేయబడడమైయుంటుందని కొందరు వివాదించారు. దీనితో కొందరు, గడ్డ కట్టిపోయే స్థితిలో తమ్మును తాము నిలుపుకున్నారు, ఆకలితో అలమటించారు, రాళ్లతో తమ్మును రక్కుకున్నారు. దీనికి పూర్తిగా వ్యతిరేకమైన దిశలో, శరీరంలో నివసించే ఆత్మ శరీరంచేత, నిజంగా బాధింపబడదని కొందరు వాదించారు. గనుక క్రైస్తవుడు తాను కోరుకున్నట్టు ఎలాగైనా జీవించవచ్చు – అతడు త్రాగుబోతు తిండిబోతు లేక జారుడు కావచ్చు – అలాటివి దేనిని బాధించవు అనేది వారి వాదం. శరీరం ఏమైనా చేయనీ, ఆత్మ మాత్రం దేవుతో సన్నిహితంగా చేయబడినదై ఆత్మయొక్క స్థితి బాగానే ఉంటుందని వారి తలంపు.

యోహాను యొక్క పాఠకులలో కొందరు రెండవ దృక్పథాన్ని చేపట్టినట్టున్నారు – ఎందుకంటే యెహాను యిలా అంటున్నాడు: "… దేవుడు వెలుగైయున్నాడు ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు. ఆయనతోకూడ సహవాసముగలవారమని చెప్పుకొని చీకటిలో నడిచినయెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము" (1 యోహాను 1:5, 6).

"మేము దేవునితో సహవాసముగలవారమైయున్నాం. మా అవినీతి నిజంగా ఏమిచేయదు, ఎందుకంటె మా ఆత్మలు పవిత్రమైయున్నవి" అని వారు చెప్పియుండ వచ్చు. అందుకు యోహాను యిలా బదులిచ్చాడు: "మీరు అబద్ధమాడుతున్నారు. ఆయన స్వభావానికి వాక్యానికిని వ్యతిరేకంగా మీరు జీవించినంత కాలము దేవునితో మీరు సహవాసము కలిగియుండలేరు. మీ చర్యలు పవిత్రమైనవి కానప్పుడు మీ

ఆత్మలుకూడా పవిత్రం కానేరవు."

ఒకవేళ మనకు కూడా ఈ సందేశం అవసరమైయుండవచ్చు: మనం పాపం చేయకూడదు! తాము పాపం చేస్తున్నట్టు కొంతమంది క్రైస్తవులకు తెలుసు, కాని, "నేను కోపం వచ్చినప్పుడు నేను తిట్టతానని నీకు తెలుసు, కాని ఏమిచేద్దాం నేను ఆలాటివాడని" అని భుజములెగురవేస్తారు. "అవును నాకు ఎక్కువగా కోపం వస్తుంది, నాకు కోపం తెప్పించినవానిని కొన్ని సార్లు గుద్దుతాను, అయితే మేము ఎర్రతల ఐరిష్‌వారము" అని అంటాం! ఆలాటి విషయాలను క్రైస్తవులు చెప్పుతున్నప్పుడు, తాము పాపం చేస్తున్నట్టును ఆ విషయం వారికి తెలియునన్నట్టు చెప్పుకొంటారు; తమ పాపాన్ని విడిచిపెట్టాలనే ఏ ఉద్దేశము వారికి లేదు. *దేవుడు వారిని పాపం చేయగోరటం లేదని* ఆ క్రైస్తవులు తెలిసికోనవసరముంది!

క్రైస్తవులుగా మనం ఎందుకు పాపం చేయకూడదో కూడా 1 యోహాను 1:5, 6 తెలుపుతోంది. వెలుగైయున్న దేవునితో సహవాసం చేసే మనకు చీకటిలో లేక పాపములో నడవడం తగదు అని యోహాను అంటున్నాడు.

తగిన ప్రవర్తనయను, భావనను మనం అర్థం చేసికోగలం. అమెరికా దేశపు ప్రసిడెంట్ మరొక దేశపు ప్రధానితో సందర్శనానికి వస్తున్నట్టు ఊహించు. ప్రసిడెంటు విమానం ఆగడానికి దిగింది. దృష్టియావత్తు విమానపు [తలుపు] ద్వారంమీద కేంద్రీకరించ బడుతుంది. దిగుడుమెట్లు ద్వారం నొద్దకు నెట్టబడ్డాయి. "Hail to the Chief" అంటూ బ్యాండ్ వాయిస్తుంది; ద్వారం తెరువబడుతుంది, ప్రసిడెంట్ దూకేస్తాడు, క్రిందికి జారతాడు, కొన్ని బండి చక్రాలను త్రిప్పుతాడు, పరాయి దేశపు ప్రధాని పాదాల సమీపంలో తమాషాగా పడి, "హి, యలా!" అని అంటాడు. వాస్తవానికి అలాటి దృశ్యాన్ని మనం ఊహించలేం: ప్రసిడెంట్ కేవలం అలాగు ప్రవర్తించాడు. ఆ స్థాయిలోనున్నవానికి అట్టి ప్రవర్తన తగదు.

ఒక శిశువు చర్చి మీటింగుకు వచ్చినప్పుడు, బొటను వ్రేలిని చీకుతూ, తన దుప్పటిని ముఖంమీదికి లాగుకొని, ఆరాధనా సమయంలో పెద్దగా ఏడ్చుతుంటే, దాన్ని గూర్చి మనం ఏమీ అనుకోం. శిశువు యొద్దనుండి ఆలాటి ప్రవర్తన ఎదురు చూడబడేదే, అయితే 50 సంవత్సరాల ప్రాయంవాడు తన బొటను వ్రేలిన చీకుతూ సంఘకూడికకువచ్చి, తన సెక్యూరిటీ బ్లాంకెట్‌ను ముఖంమీదికి లాగుకొని, ఆరాధనా సమయంలో, పెద్దగా రంకెలు వేయసాగితే, అది ఆయాసం కలిగిస్తుంది, "అది ఏదో తప్పుగా భావింపబడుతుంది." పెద్దవారైన మనుష్యులు అలాగున ప్రవర్తింపరు. శిశువుకు తగిన ప్రవర్తన పెద్దవారికి తగినదైయుండదు.

యోహాను ఈలాటి ఒకదాన్ని చెప్పుతున్నాడు: క్రైస్తవులు పాపం చేయకూడదు ఎందుకంటె దేవునితో సహవాసమున్నవాడు పాపముచేయ తగదు! పాపంచేయడానికి యితరులతో ఎందుకు జతకూడతావో చెప్పడానికి నీవు కారణం వెదకుతున్నట్టయితే, యిక్కడ అది యివ్వబడింది: *క్రైస్తవులు కేవలం అలాటివి చేయరు! క్రైస్తవులకు పాపము తగిన ప్రవర్తనయైయుండదు.*

## క్రైస్తవులు పాపము చేయకూడదు, అయినప్పటికి వారు పాపం చేస్తారు

“మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. *ఎవడైనను పాపముచేసిన యెడల, ...*” అని యోహాను అంటున్నాడు. క్రైస్తవుడు పాపం చేసే నిజమైన అవకాశముంది. ఈ సందర్భంలో యోహాను ఎక్కువ బలీయమైన భాషను ఉపయోగిస్తున్నాడు: “మనము పాపములేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు ... మనము పాపము చేయలేదని చెప్పుకొనినయెడల, ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము, మరియు ఆయన వాక్యము మనలో ఉండదు” (1 యోహాను 1:8–10). వాస్తవంగా, క్రైస్తవుడు పాపం చేయగలడు, చేస్తాడు. క్రైస్తవులకును క్రైస్తవేతరులకును గల వ్యత్యాసం, క్రైస్తవేతరులు పాపులు క్రైస్తవులు పాపులు కారు అనేది కాదు కాని, క్రైస్తవులు కృపవలన రక్షింపబడిన పాపులు, క్రైస్తవేతరులు పాపులు, అంతే!

క్రైస్తవుడు పాపం చేయగలడు అయినా క్రైస్తవుడుగా ఉండగలడు అనేది వ్యక్తిగతమైన క్రైస్తవులకు సహాయపడుతుంది, క్రైస్తవులు పాపం చేస్తారని ముందుగా హెచ్చరింపబడినట్టయితే, పాపంచే జయింపబడినప్పుడు వారు నిరాశపడకుండడానికి వీలుంటుంది. క్రైస్తవుడుగా నీవు పాపం చేస్తావా? అలాగే ప్రతీ క్రైస్తవుడు చేస్తాడు! కేవలం నీవు పాపం చేసినందుకే మానుకుంటావా? పాపం చేయడం శిక్షావిధికి దారితీయదు, కాని క్రైస్తవుడుగా ఉండమానుకొనడం చేస్తుంది.

ఏది యెలాగున్నా, మనం పాపం చేస్తామని గుర్తించడం సమస్యను చూపెడుతుంది. మనం పాపం చేయకూడదు, కాని చేస్తాం అనేదానిలో కొంత పరస్పర విరుద్ధం లేదా? మనం పాపంచేయవలసినవారం కాకుంటే, అయినా మనం చేస్తే, ఎంత పాపాన్ని మనం “తప్పించుకొని,” నిత్యము రక్షించబడువారమైయుంటాం? 1 యోహానులోని యింకను రెండు కష్టమైన లేఖన భాగాల్లో యోహాను ఈ సమస్యను పరిష్కరించ సహాయపడతాడు:

> ఆయనయందు నిలిచియుండువాడెవడును పాపము చేయడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడనులేదు ఎరుగనులేదు. చిన్న పిల్లలార ... అపవాది మొదటి నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపముచేయువాడు అపవాది సంబంధి ... దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక పాపము చేయడు; ... చేయజాలడు (1 యోహాను 3:6–9).

> దేవుని మూలముగా పుట్టియున్న వాడెవడును పాపము చేయడని యెరుగుదుము (1 యోహాను 5:18).

క్రైస్తవుడు పాపం చేయడం అసాధ్యమని యోహాను భావమైయున్నదా? తప్పకుండ గాదు, అలాగైయున్నట్టయితే తాను 1 యోహాను 1:8, 10; 2:1లో చెప్పిన దానిని ఖండించుకొనువాడైయుంటాడు. అప్పుడు అతని అర్థం ఏమైయుంటుంది?

ఆ ప్రశ్నకు జవాబు ఆది భాషలోని క్రియావాచకముల కాలములో ఉంది. గ్రీకులో క్రియావాచకాలు వర్తమాన కాలంలో ఉన్నాయి. కొనసాగించే చర్యలు అనే భావాన్ని అవి సూచిస్తున్నాయి. "చేస్తునే" అన్నట్టు వాటిని తర్జుమాచేయవచ్చు. అక్షరార్థంగా, యోహాను చెప్పేదేమంటే:

> ఆయనయందు నివసించడం కొనసాగించే ఎవడును పాపము చేస్తూ ఉండడు ... .
> పాపం చేయుటయందు కొనసాగువాడు అపవాది సంబంధి ... .
> దేవుని మూలముగా పుట్టినవాడెవడును పాపం చేస్తునే ఉండడు ... .
> అతడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపంలో కొనసాగలేడు ... .
> దేవుని మూలంగా పుట్టినవాడెవడైనా పాపములో కొనసాగడు ... .

గనుక క్రైస్తవులు పాపం చేస్తారని యోహాను ఉపదేశిస్తారు సరియే; *కాని వారు పాపములో కొనసాగరు!* అలవాటుగా వారు పాపముచేయరు. వారి జీవితాలకు పాపము ప్రధాన లక్షణమో లేక నడిపించు సూత్రమో లేక ముఖ్యమైన ఉద్దేశమో కాదు. పాపంచేయకుండడానికి ప్రయాసపడేవానిగా అతడు క్రైస్తవుని చిత్రిస్తాడు, కాని ఎప్పుడో ఒకసారి పాపపు అకర్షణలోనికి జారతాడు. దేవుని మార్గములో సహజముగాను, అలవాటు ప్రకారంగాను, నడుస్తాడు, కాని అతడు కొన్నిసార్లు తొట్రిల్లి పడిపోతాడు. అతని జీవితపు గురి గమ్యము నీతి. అయితే అరుదుగా [తరుచుగా కాక] పాపానికి లోబడతాడు.

విజయమొందే క్రీడాకారుడు లేక జట్టును గూర్చి ఉదహరణకు ఆలోచించు. గొప్ప గాల్ఫ్ ఆటగాడు ప్రతి షాటును తిన్నగా కొట్టలేడు, సమత్వం చేయలేడు (గుంటలో వేసే ముచ్చటి ప్రక్కనపెట్టు), ప్రతిదీ గుంటలో వేయలేడు. లేదా ప్రతి పోటిలో గెలువ లేడు. అయితే అనేకులకంటె బహుశ్రేష్ఠంగా ఆడతాడు, తన భాగంకంటె ఎక్కువ వాటిని గెలుస్తాడు ... తాను బంతినికొట్టే ప్రతిసారి బేస్‌బాల్ అతిశ్రేష్ఠమైన ఆటగాడు హోమెరన్‌ను కొట్టలేడు. తాను ప్లేటునొద్దకు నడిచిన ప్రతి సమయంలో ఒక హిట్‌కూడా కొట్టలేకపోవచ్చు. కొన్నిసార్లు అతడు అవుటుకూడా అవుతాడు. అయితే అతడు ప్లేటునొద్దకు వచ్చినప్పుడు ఏదో కొంతమంచి జరుగుతుందని నీవు ఎదురుచూస్తావు. మహాగొప్ప కాలిబంతి జట్టు ఆట ఆడిన ప్రతిసారి టచ్‌డౌన్ చేయలేదు సరిగదా అది బంతిని పొందిన ప్రతీసారి ఫస్ట్ డౌన్ చేయలేదు, అయితే అది సరిపోయనన్ని ఫస్ట్ డౌన్స్ చేస్తుంది మరియు దాని ఆటలను గెలుచుకొనడానికి చాలినన్ని టచ్‌డౌన్లు చేస్తుంది.

క్రైస్తవునితో కూడా ఆలాటిదే: అతడు ప్రతిసారి పాపంమీద జయమొందడు, కాని తాను ఓడిపోయేవాటికంటె ఎక్కువగా గెలుస్తుంటాడు, అప్పుడప్పుడు శోధనలతో అతడు తన పోరుల్లో ఓడిపోయినా, దాన్ని అతడు అలవాటుగా మార్చుకోడు. తన జీవితపు ఉద్దేశము, గమనము నీతిని జరిగించడమే, పాపం చేయడం కాదు. అప్పుడప్పుడు అతడు "ఓడిపోవచ్చు," కాని అత్యధికమైన సార్లు అతడు "గెలుస్తూ ఉంటాడు."

తాను పాపం చేయకూడదని క్రైస్తవుడు గ్రహించియుండాలి, అయితే అతడు పాపం చేస్తాడు. అతడు చేసినప్పుడు, నిరాశపడనవసరం ఎంత మాత్రమును లేదు.

వెంటనే లేచి నీతి జీవితాన్ని జీవించ తిరిగి ప్రయత్నించే హేతువుంది.

## క్రైస్తవులు పాపం చేసినప్పుడు దేవుడు, పరిహారం యిస్తాడు

*"ఎవడైనను పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు, ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు;* మన పాపములకు మాత్రమేకాదు, సర్వలోకమునకును శాంతికరమైయున్నాడు" అని యోహాను అన్నాడు (1 యోహాను 2:1, 2; *నొక్కిచెప్పింది నాది*).

మనం పాపం చేయకూడదు, అయితే మనం చేస్తాం. అది చెడ్డవార్త, ఆ తరువాత శుభవార్త వస్తుంది మనం పాపం చేసినప్పుడు మనలను క్షమించడానికి దేవుడే ఏర్పాటు చేశాడు! నేను పాపినైనా, నేను యింకను క్షమించబడతాను, మరియు నేను యింకను పరలోకానికి వెళ్లగలను అనే సందేశం అది నాకు తెలుపుతోంది!

ఏ మార్గంలో ఈ పాపక్షమాపణ సాధింపబడుతుంది? దేవుని ఏర్పాటు కేవలం యిది: యేసు క్రీస్తు అయన మన ఉత్తరవాది, మన కేసును దేవుని ఎదుట వాదిస్తారు. మన పాపమునకు ఆయన శాంతికరమై యున్నాడు. "[ఆయనను] బట్టి పాపము కప్పబడి చెల్లింపబడునదై యుంటుంది"[1] ఆయన రక్తము ద్వారా మనపాపములు క్షమించబడతాయి (1 యోహాను 1:7).

దేని ఆధారముగా క్షమాపణయు, నిత్య రక్షణ అనువాటికి మనం నిరీక్షణ కలిగియున్నాం? మన లోపలనుండి పుట్టే మంచితనం వలననా? మన మంచి పనులా? మన క్రైస్తవ జీవితం పరిపూర్ణంగా జీవించినందుననా? లేదు! కాని దేవుని కృపయు, క్రీస్తు రక్తము యొక్క ఆధారంమీదనే మనం క్షమించబడ్డాం, దేవునికొరకు మనమేదో చేసినదానిబట్టి కాదు, గాని దేవుడు మనకొరకు ఏమి చేశాడో దానిని బట్టియే!

## వారి పాపముల కొరకైన దేవుని పరిహారం పొందుటకు క్రైస్తవులు ఒకటి చేయవలసినవారైయున్నారు

క్రీస్తు ద్వారా క్రైస్తవులకు దేవుడు ప్రసాదించే పాప క్షమాపణ షరత్తులతో కూడినదై యున్నట్టు కూడా యోహాను సూచిస్తున్నాడు. ఆ క్షమాపణ పొందాలంటే క్రైస్తవులు ఒకటి జరిగించాలి.

దాని విషయమై మనం ఆశ్చర్యపోవనవసరం లేదు. తొలుత మనం కృపవలన రక్షింపబడ్డాం, కాని క్షమాపణా షరత్తులను జరిగించుటవలన కృపను అంగీకరించినప్పుడు మాత్రమే [మనం నిజంగా రక్షింపబడినవారమైయుంటాం] – మనం నమ్మి, మారుమనస్సుపొంది, ఒప్పుకొని బాప్తిస్మం పొందినప్పుడు మాత్రమే. గనుక, క్రీస్తు ద్వారా కృపచేతనే రక్షింపబడడంలో కొనసాగడానికి మనం ఒకటి జరిగించాలని కోరబడడం హేతువిరుద్ధమేమీ కాదు.

క్షమించబడడానికి క్రైస్తవుల యొద్దనుండి దేవుడు ఏమి కావాలని కోరుతున్నాడు? రక్షింపబడినవారముగా ఉండడానికి మనం ఏమి చేయాలి? ఈ హెడ్డింగ్ క్రింద

ఉపయోగించడానికి మూడు లేక నాలుగు పాయింట్లు యోచింప ప్రయత్నించాను, మనం పాపక్షమాపణ పొందడానికి దేవుడు మనయొద్దనుండి *ఒకే ఒక విషయం* కోరుతున్నట్టు తీర్మానించాను – మూడు నాలుగు కాదు! ఆ *ఒక్క విషయమేమిటో* 1 యోహాను 1:7లో తెలుపుతున్నాడు. తన పాపములనుండి శుద్ధీకరించబడడానికి క్రైస్తవునికి అవసరమైన ఒక్క పని – "వెలుగులో నడచుట!"

ఎవ్వరైనా ఆక్షేపించవచ్చు: "మారుమనస్సు సంగతి ఏమి – అది అవసరం కాదా?" అవును, అది అవసరమే; క్రైస్తవుడు తన పాపం విషయమై మారుమనస్సు పొందవలసిందే (అపొస్తలుల కార్యములు 8:22). *అయితే అతడు వెలుగులో నడుస్తున్నట్టయితే, అతడు మానక మారుమనస్సు పొందుతూ ఉంటాడు.* ఈ సందర్భంలో యోహాను ఏమంటున్నాడంటే, "మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:9). *క్రైస్తవుడు వెలుగులో నడుస్తున్నట్టయితే, మానక అతడు ఎవరికి సంబంధించిన పాపాలు వారితో ఒప్పుకొంటూ ఉంటాడు.* "ప్రార్థన సంగతి ఏమిటి? క్రైస్తవుడు క్షమాపణకొరకు ప్రార్థించనవసరంలేదా?" తప్పకుండా (అపొస్తలుల కార్యములు 8:22). అయితే వెలుగులో నడిచే క్రైస్తవుడు మానక క్షమాపణకొరకు ప్రార్థిస్తుంటాడు, గనుక *"వెలుగులో నడువడం"* అంటే అందులో మారుమనస్సు, పాపములను ఒప్పుకొనుట, మరియు పాపక్షమాపణ కొరకు ప్రార్థించుటయు చేర్చబడియున్నాయి. గనుక క్రైస్తవుడు క్షమాపణను పొందుటకు చేయవలసినవి మూడు లేవు. కాని అవసరమైనది ఒక్కటే ఉంది: "వెలుగులో నడుచుట." అయితే "వెలుగులో నడుచుట" అనగానేమి? "పాపరహితంగా జీవించడం" కాదు. అది "పాపరహితంగా జీవించడమే" అయ్యుంటే, యోహాను యిలా చెప్పి ఉండాలి, "మనం పాపరహితులుగా జీవించినట్టయితే, క్రీస్తు రక్తం మన పాపములను కడిగివేయును." మనం పాప రహితులుగా జీవిస్తున్నయెడల, క్షమించుటకు ఏ పాపాలు లేవు! కావున, "వెలుగులో నడుచుట" అనగా *పాప రహితంగా జీవించడం కాదు.*

అప్పుడు దాని అర్థమేమి? దేవుని వాక్య వెలుగు ప్రకారం *శ్రద్ధగా ప్రయాసపడడం* మాత్రమే, దాని భావమైనట్టు నాకు కన్పిస్తుంది,

వెలుగులో నడవడానికి "శ్రద్ధగా ప్రయాసపడడం" అనేది కీలక విషయమైయుంది. క్రైస్తవుడు పాపరహితుడుగా జీవించలేడు, కాని అతడు ఎల్లప్పుడును ప్రయాసపడుతూ, తన సొంత పరిస్థితులలో దేవుని చిత్తాన్ని జరిగించడానికి తనచేతనైన దానినంతటిని జరిగిస్తాడు. అతడు తరచుగా తొట్రిల్లుతాడు, కాని తన గమ్యాన్ని చేరడానికి ఎల్లవేళ్లలా పనిచేస్తాడు. అతడలా చేస్తే, "వెలుగులో నడుస్తున్నట్టు" దేవుడు అతని అంగీకరిస్తాడని మనం నమ్ముతాం.

మనము "వెలుగులోనడిచినట్టయితే," మనకిట్టి దివ్యమైన వాగ్దానముంది: "ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును." మరల యిక్కడకూడా వర్తమానకాలపు క్రియావాచకము ఉపయోగించబడింది; కార్యము కొనసాగుతున్న స్థితి నొక్కి చెప్పబడింది. దీన్ని ఈ విధంగా మనం తర్జుమా చేయవచ్చు:

"మనం వెలుగులో నడకను కొనసాగించినట్టయితే, మనం ఒకరితో నొకరం మానక సహవాసంగలవారమై యుంటాం, మరియు యేసు రక్తము సమస్త పాపములనుండి మనలను కడుగుతూ ఉంటుంది." క్రైస్తవులుగా మనం వెలుగులో నడుస్తున్నాం. శుద్ధీకరించు క్రీస్తు రక్తపు చినుకులక్రింద నడుస్తున్నవారమై యుంటాం! మనం పాపం చేసిన వెంటనే, యేసు రక్తం మనలను శుద్ధీకరిస్తుంది, దేవుడు మనలను క్షమిస్తాడు.

అంటే, క్రైస్తవుడుగా దేవుని చిత్తం జరిగించడానికి శ్రద్ధగా ప్రయాసపడుతున్నట్టయితే, నేను ఆందోళన చెందనక్కరలేదు. ఒకనాడు నాకు దురాలోచన కలిగింది. తరువాత [హార్ట్ఎటాక్] గుండెపోటువచ్చి క్షమాపణకొరకు ప్రార్థించకముందు చనిపోతే ఆ ఒక్క ప్రార్థించని పాపం కొరకు నేను నరకానికి వెళ్లతాను అని ఎవరే ఆందోళన చెందనక్కరలేదు! అయితే, మానక ఆయనకు లోబడడానికి నేను మానక ప్రయాసపడు తున్నందున, యేసు నా పాపములను మానక క్షమించుతున్నారు, నేను పరలోకానికి వెళ్ళతాననే నిశ్చయత కలిగి మానక ఆనందించవచ్చు!

## ముగింపు

ఇంకను ఒక ప్రశ్న మిగిలియుంది: దేవుని చిత్తాన్ని దేవుని విధానంలో చేయడానికి శ్రద్ధగా ప్రయాసపడుతూ, నీవు వెలుగులో నడుస్తున్నావా?

నేను నిన్ను బాగుగా ఎరిగియుంటే, నీవు వెలుగులో నడుస్తున్నావో లేదో నేను చెప్పగలను. క్రైస్తవులకు బైబిలు చదవాలని లేక ప్రార్థించాలనే అభిలాష లేనప్పుడు, ఆరాధనకు క్రమంగా హజరు కానప్పుడు, లోకసంబంధమైన కార్యాకలాపాలలో పాల్గొంటున్నప్పుడు, దేవునికొరకు జీవించడంలో సమస్తము శ్రద్ధగా జరిగింప ప్రయాస పడుటలేదని నాకు తోస్తుంది. నీ విషయంలో నా తీర్పు తప్పుకావచ్చు.

మరోవైపు, నీవు వెలుగులో నడుస్తున్నావో లేదో నాకు నిశ్చయంగా తెలియకపోయినా, అది నీవు ఎరుగుదువు, కదా? దేవుని వాక్యం ప్రకారం శ్రద్ధగా జీవిస్తున్నావో లేదో ప్రయాసపడుతున్నావో లేదో నీకు తెలుసు. నీవు యితరులను మోసంచేయవచ్చు, కాని నిన్ను నీవు మోసపరచుకొనకపోవచ్చు.

ఇంకొకరికి తెలుసు. నీవు నిజంగా వెలుగులో నడుస్తున్నావో లేదో, శ్రద్ధగా ఆయనను వెంటాడుతున్నావో లేదో దేవునికి తెలుసు. నీవు యితరులను మోసగించవచ్చు! నిన్ను కూడా నీవు మోసపరచవచ్చు; కాని దేవుని నీవు మోసగించలేవు! నీ యొద్దనుండి ఎంతవరకు ఎదురు చూడవచ్చో ఆయనకు తెలుసు. ఆయనకు నీ హృదయం తెలుసు, ఆయన వాక్యంవలన జీవించడం నీకు యిష్టమైతే అది ఆయనకు తెలుసు. నిజమైన ప్రశ్న ఏమంటే; నిన్ను గూర్చి దేవునికి ఏమి తెలుసు? దేవుడు నిన్ను ఎలా చూస్తున్నాడు?

---

సూచన

[1]W. E. Vine, *An Expository Dictionary of New Testament Words,* vol. 3 (Old Tappan, N.J.: Fleming H. Revell, 1966 reprint), p. 224.